


# చలన చిత్రం



## బింబిసార-2కు ప్లాన్ చేస్తున్న కళ్యాణ్ రామ్

ఎన్నో ఎళ్ళుగా హిట్టు కోసం ఎదురు చూస్తున్న కళ్యాణ్‌రామ్‌కు 'బింబిసార' మంచి బ్రేక్ ఇచ్చింది. ఎలాంటి అంచనాల్లేకుండా ఆగస్టు 5న రిలీజైన ఈ చిత్రం సంచలన విజయం సాధించింది. టైం ట్రావెల్ కాన్సెప్ట్‌కు ఫాంటసీ డ్రామాను జోడించి దర్శకుడు మల్లిడీ వశిష్ట్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడు. పేరుకు డెబ్యూ సినిమానే అయినా.. ఎంతో ఎక్స్‌పీరియెన్స్ ఉన్న దర్శకుడిగా ఈ సినిమాను రూపొందించాడు. ఈ చిత్రంలో వశిష్ట్ స్క్రీన్ ప్లే రాసుకున్న విధానం, టేకింగ్ ప్రేక్షకులను ఫిదా చేసింది. ఈ ఒక్క సినిమాతోనే టాలీవుడ్‌లో మల్లడి వశిష్ట్ పేరు మర్మోగిపోయింది. అయితే మల్లడి వశిష్ట్ నెక్ట్స్ సినిమా ఎవరితోని అనేది ఇప్పటివరకు క్లారిటీ లేదు. ముందుగా కళ్యాణ్‌రామ్‌తో 'బింబిసార-2' తెరకెక్కించాలని ప్లాన్ చేసుకున్నాడు. కానీ కళ్యాణ్‌రామ్ ప్రస్తుతం మూడు సినిమాలను సెట్స్ పైన ఉంచాడు. ఈ మూడు పూర్తయిన తర్వాతే బింబిసార-2 పట్టాలెక్కనుంది. ఈ లోపు మరో పెద్ద సినిమా చేయాలని అనుకున్నాడట. ఈ క్రమంలో సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు ఓ స్టోరి నెరేట్ చేశాడట. అయితే రజనీ నుండి ఇంకా ఎలాంటి రెస్పాన్స్ రాలేదని టాక్. ఒకవేళ రజినీ గ్రీన్ సిగ్నల్ ఇస్తే మల్లడి వశిష్ట పేరు దక్షిణాదిన మార్మోగిపోతుంది. ప్రస్తుతం రజనీ నెల్సన్ కుమార్ దర్శకత్వంలో 'జైలర్' సినిమా చేస్తున్నాడు.

## ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబో

సలార్ చిత్రంపై పెరుగుతున్న అంచనాలు




ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్నాడు. 'బాహుబలి' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత 'సాహో', 'రాధేశ్యామ్' చిత్రాలు వరుసగా ఎ÷-లాప్స్ అవడంతో ప్రభాస్ తీవ్రంగా నిరాశపడ్డాడు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో నాలుగు సినిమాలున్నాయి. అందులో ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న 'సలార్' ఒకటి. ఇప్పటికే ఈ కాంబోపై ప్రేక్షకులలో భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. ఇక 'కేజీఎఫ్-2' చూసిన తర్వాత సలార్ సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరాయి. సలార్‌లో ప్రభాస్‌ను నీల్ ఏ రెంజ్‌లో చూపిస్తాడో అని అభిమానుల్లో విపరీతమైన క్యూరియాసిటీ పెరిగింది. ఇప్పటికే చిత్రం నుండి రిలీజైన పోస్టర్‌లకు ప్రేక్షకుల నుండి విశేష స్పందన వచ్చింది. ఇక ఇదిలా ఉంటే ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ చిత్రంలో ప్రశాంత్ నీల్ కాళీమాత రిఫరెన్స్ పెట్టనున్నట్లు తెలుస్తుంది. కేజీఎఫ్ మాదిరిలానే కాళీమాత దగ్గర ఓ భార్గ్ ÷ట్ సీక్వెన్స్ ఎ÷-లాన్ చేసినట్లు టాలీవుడ్ వర్గాల సమాచారం. అవుట్ అండ్ అవుట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ తండ్రి, కొడుకుగా రెండు పాత్రల్లో కనిపించనున్నాడు. ప్రభాస్‌కు జోడీగా శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తుంది. మలయాళ స్టార్ హీరో పృథ్విరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవలే రిలీజైన పృథ్విరాజ్ లుక్‌కు విశేష స్పందన వచ్చింది. ఈ చిత్రాన్ని హోంబలే ఫిలింస్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తున్నాడు.




## నేడు విడుదలవుతున్న సర్దార్

కార్తీ హీరోగా పీఎస్ మిత్రన్ రూపొందించిన చిత్రం 'సర్దార్'. రాశీఖన్నా, రజీషా విజయన్ హీరోయిన్స్. లైలా కీలక పాత్ర పోషించింది. శుక్రవారం సినిమా విడుదల కానున్న సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. చీఫ్ గెస్ట్ నాగార్జున మాట్లాడుతూ 'తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నందుకు గర్వపడుతున్నాను. ఒక స్టార్ హీరో తమ్ముడు అయ్యుండి కూడా ఆ షాడో పడకుండా ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవడం చాలా కష్టం. తెలుగులో పవన్ కళ్యాణ్, కన్నడలో పునీత్, తమిళంలో కార్తి అలా నిలబడ్డారు. కార్తిని అభిమానించే తెలుగు ప్రేక్షకులంతా ఈ సినిమాని ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. కార్తీ మాట్లాడుతూ 'నాగార్జున గారు నాకు ఇన్స్పిరేషన్. 'ఊపిరి' షూటింగ్ నా కెరీర్‌లోనే బెస్ట్ మెమొరీ. ఆయన నా సినిమాను రిలీజ్ చేస్తుండడం హ్యాపీ. నా కెరీర్‌లోనే ఇది ఇంపార్టెంట్ మూవీ. డ్యుయెల్ రోల్ చేశా. పల్లెటూరి యువకుడు స్పైగా మారితే ఎలా ఉంటుందో చూపించే థ్రిల్లర్. అరవయ్యేళ్ల వయసుండే స్పై క్యారెక్టర్ చాలా స్పెషల్. ఎలాంటి గుర్తింపు లేకున్నా దేశం కోసం పోరాడే అన్‌సంగ్ హీరోస్ వాళ్లు. ఆ పాత్రలో నటించడం గర్వంగా అనిపించింది. సోషల్ మీడియా క్రేజ్ కోసం ఆరాటపడే మరో పోలీస్ క్యారెక్టర్ కూడా చేశా. రెండు డిఫరెంట్ జనరేషన్ క్యారెక్టర్స్‌ని ఒకే సినిమాలో పోషించడం చాలెంజింగ్‌గా అనిపించింది. ఒక ఇంపా÷-టగ్గ÷ంట్ ఇష్యూని చర్చించాం. అదేమిటన్నది సర్‌ప్రైజ్. 'ఖైదీ' దీపావళికే వచ్చి మెప్పించింది. మళ్లీ ఈ దీపావళికి క్రాకర్‌లా ఈ సినిమా వస్తోంది. కచ్చితంగా నచ్చుతుంది' అన్నాడు. 'యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్, ఇంటెన్సిటీ, థ్రిల్లింగ్ అంశాలు ఉన్న పర్ఫెక్ట్ దీపావళి ట్రీట్ ఇది. కచ్చితంగా ఆకట్టుకుంటుంది' అంది రజీషా. 'సూర్యతో కలిసి నటించిన 'శివపుత్రుడు' దీపావళికి వచ్చి మెప్పించింది. కార్తితో నటించిన 'సర్దార్' కూడా దీపావళికే వస్తోంది. కచ్చితంగా ఆకట్టుకుంటుంది' అంది లైలా.

## నేడు విడుదలవుతున్న జిన్నా




'ఆర్ఎక్స్ 100'తో సెన్సేషన్ క్రియేట్ చేసినా.. ఆ తర్వాత నటిగా తాను కోరుకున్న స్థాయిని అందుకోలేకపోయింది పాయల్ రాజ్‌పుత్. ఓ మంచి బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్న ఆమె రీసెంట్‌గా మంచు విష్ణుతో కలిసి 'జిన్నా' మూవీ చేసింది. నేడు మూవీ విడుదలవుతున్న సందర్భంగా మాట్లాడుతూ 'ఆర్ఎక్స్ మూవీ నాకు మంచి పేరు తెచ్చింది. అయితే ఆ సినిమా తరువాత నా మేనేజర్‌తో పాటు కొంతమంది రాంగ్ గైడెన్స్ ఇవ్వడంతో స్క్రిప్ట్ కూడా వినకుండానే సినిమాలు చేసేశాను. కథ విని, ఆచి తూచి సెలెక్ట్ చేసుకుంటేనే పేరు వస్తుందని తెలుసుకుని ఇప్పుడు జాగ్రత్తపడుతున్నాను. 'అనగనగా ఓ అతిథి' మూవీ చూసి మోహన్‌బాబు సర్ నాకు ఫోన్ చేసి మెచ్చుకున్నారు. తర్వాత రెండు నెలలకి 'జిన్నా'లో చాన్స్ ఇచ్చారు. స్వాతి అనే విలేజ్ గాళ్ పాత్ర. పచ్చళ్లు అమ్ముతుంటాను. నా రోల్‌తో పాటు మూవీ కూడా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. విష్ణు, సన్నీ లియోన్‌లతో కలిసి నటించడం హ్యాపీ. ఈ సినిమాతో జర్నీ ఓ ట్రైనింగ్‌లా ఉపయోగపడింది. చాలా నేర్చుకున్నాను. టికెట్స్‌కి పెట్టే ఖర్చుతో సబ్‌స్క్రిప్షన్ తీసుకుంటే మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చూడొచ్చని ఓటీటీలకి వెళు_న్నారు ఆడియెన్స్. అద్భుతమైన కంటెంట్ ఉంటేనే థియేటర్‌కొచ్చి చూస్తున్నారు. ఇది అలాంటి కంటెంట్ ఉన్న సినిమానే. దీని తర్వాత నావి మూడు సినిమాలు రానున్నాయి. కన్నడ మూవీ 'హెడ్‌బుష్' ఒక డాన్ బయోపిక్. అలాగే 'మీటూ మాయాపేటిక' మూవీలో ఐదు స్టోరీస్ ఉంటాయి. నాది చాలా ఇంటరెస్టింగ్ రోల్. ఇక 'గోల్‌మాల్' అనే తమిళ సినిమాలో జీవాతో యాక్ట్ చేస్తున్నాను. హిందీ మూవీ 'దే ధనాధన్'కి ఇది రీమేక్. ఇంకొక సినిమా డిస్కషన్ దశలో ఉంది' అని చెప్పింది పాయల్.

## వసూళ్ల కలెక్షన్లు రాబడుతున్న కాంతారా




దేశవ్యాప్తంగా సంచనాలు సృష్టిస్తూ దూసుకెళుతున్న సినిమా 'కాంతార' . కన్నడ నుంచి వచ్చిన ఈ చిన్న సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో బాక్సాఫీస్‌పై వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ఎన్నో పెద్ద సినిమాలకి సాధ్యం కానీ రికార్డులను ఈ మూవీ కొల్లగొడుతోంది. ఇటీవలే ఐఎండీబీ ఇచ్చిన రేటింగ్స్ అత్యధిక రేటింగ్ సాధించి.. టాప్ 250 భారతీయ సినిమాల్లో మొదటి స్థానంలో నిలిచింది. తాజాగా మరో రికార్డుని ఈ సినిమా సొంతం చేసుకుంది. ఇప్పటి వరకూ కన్నడ నుంచి వచ్చిన మూవీస్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో ఉన్నాయి. స్టార్స్ సినిమాలని వెనక్కి నెట్టి ఓ సాధారణ సినిమా ఈ స్థాయిలో ఆకట్టుకోవడం విశేషమనే చెప్పాలి.అలాగే.. ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్కుని సాధించడం 'కాంతార'కి చాలా సులువని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కర్నాటకలో తప్ప ఇతర రాష్ట్రాల్లో అంతగా ప్రమోషన్స్ చేయక పోయినప్పటికీ.. ప్రేక్షకులని ఇంతలా ఆకట్టుకోవడం విశేషం అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ మూవీ సక్సెస్ గురించి రిషబ్ శెట్టి మాట్లాడుతూ.. 'ఈ చిత్రానికి ప్రాణమైన దైవిక ఆత్మ, శక్తి ఈ సినిమాని బ్లాక్‌బస్టర్‌గా నిలిపాయి. అలాగే తమ స్నేహితులకు సినిమాను ప్రమోట్ చేసిన కర్ణాటక ప్రజలు, కాంతారా సక్సెస్‌కి ప్రధాన కారణం అని భావిస్తున్నాం' అని చెప్పుకొచ్చాడు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in